


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 274 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 22 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-



## ప్రపంచ యోగా దినోత్సవం...
# భారతావనికి దక్కిన గౌరవం

- యోగా విశిష్టతను రుగ్వేదం చెబితే... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గవిశ్వవ్యాప్తం చేశారు
- 'యోగా.. ఒకే భూమి, ఒకే ఆరోగ్యం' థీమ్ ను మనందరం ముందుకు తీసుకెళ్దాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో ప్రపంచ రికార్డు
- విశాఖలోని 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విశాఖపట్నం, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్:**

ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రుగ్వేదం యోగా విశిష్టతను, గొప్పదనాన్ని చెబితే ... దానిని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారన్నారు. యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, విశ్వ నరుడు నరేంద్ర మోదీ పిలుపు మేరకు యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" అనే థీమ్ ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం విశాఖపట్నం సాగర తీరంలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా - మిగతా3లో



## పాక్ గొంతు ఎండాల్సిందే

- పాక్‌కు వెళ్లాల్సిన నీళ్లను రాజస్థాన్‌కు మళ్లిస్తాం
- "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం
- కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం.
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

- భారత్‌లో ఏ ఉగ్రదాడి జరిగినా పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం'
- అన్ని సమస్యలపై భారత్‌తో చర్చకు సిద్ధమే
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్




## ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

- రాహుల్ గాంధీ డిమాండ్‌ను తిరస్కరించిన ఈసీ
- సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు
- ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే



## రాష్ట్రానికి ఒక కొత్త దిశ

- విశాఖను ఐటీ హబ్‌గా మలిచే దిశగా లోకేష్..
- ఐదు లక్షల ఉద్యోగాల హామీ
- మా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉంది
- అందరితో కలిసి పనిచేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

# సరికొత్త చరిత్ర..

- యోగా డేపై సీఎం చంద్రబాబు
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాం
- ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమం
- యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారు
- 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు



**విశ్వం వాయిస్ న్యూస్ విశాఖపట్నం**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో నిర్వహించిన యోగా డే విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యం తోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర - మిగతా3లో

## చంద్రబాబు ముఖంలో అదే క్రూరత్వం, కుటిలత్వం

- చంద్రబాబు పని అయిపోయింది
- ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయింది
- కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు
- మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు.
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**విశ్వం వాయిస్ న్యూస్ గుంటూరు**

ముఖ్యమంత్రిగా చంద్రబాబు పని అయిపోయిందని.. ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. యోగా డే పేరుతో చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారంటూ.. శనివారం మధ్యాహ్నం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు. చంద్రబాబు - మిగతా3లో



## ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

- కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోంది
- భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోంది
- ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ

## విశాఖ వేదికగా యోగాంధ్ర వరల్డ్ రికార్డ్

- ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు తిరిగి చూసింది
- యోగాంధ్రను విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారు
- రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్

**విశ్వం వాయిస్ న్యూస్ విశాఖపట్నం**

విశాఖ వేదికగా శనివారం నిర్వహించిన యోగాంధ్ర అరుదైన రికార్డ్‌ని సొంతం చేసుకుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు తిరిగి చూసిందని అన్నారు. యోగాంధ్రను - మిగతా3లో





## సిరిసిల్ల అడ్డగా ఫోన్ ట్యాపింగ్..

- ప్రభాకర్ రావు కారణంగా ఫ్యామిలీలు నాశనం
- జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి
- ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చే ముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు
- 'అందరికంటే ఎక్కువ ఫోన్ ట్యాపింగ్‌పై ఆరోపణలు చేసింది నేనే

# ప్రపంచ యోగా దినోత్సవం... భారతావనికి దక్కిన గౌరవం

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “యోగా భారతీయ జీవన విధానంలో ఒక ముఖ్య భాగం. భారతీయ సనాతన ధర్మం యావత్ మానవాళికి అందించిన వరం. ఇది శరీరం.. మనసు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుంది. ఈ యోగా క్రియకు ఆది యోగి పరమ శివుడు ఆద్యుడు అయితే... ఆ మహా యోగాన్ని ఆది శేషుడి అంశగా పతంజలి మహర్షి యోగ శాస్త్రం రూపంలో మనందరికీ అందించారు.

### నరేంద్ర మోదీ నిలువెత్తు నిదర్శనం

యోగా మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. సనాతన ధర్మం తాలూకు విశిష్టతను యోగా ద్వారా ఖండాంతరాలకు చేర్చిన ఘనత శ్రీ నరేంద్ర మోదీ గారిదే. యోగా సాధకులు ఎంతటి దృఢ చిత్తాన్ని కలిగి ఉంటారో... ఒత్తిడి జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారో అన్నదానికి మోదీ నిలువెత్తు ఉదాహరణ. యోగా డే విషయమై మోదీ ప్రతిపాదనకు 177 దేశాలు ఆమోదం తెలిపాయి. ఆయన చొరవతోనే ప్రతి ఏడాది జూన్ 21న ప్రపంచ దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. మోదీ పిలుపు మేరకు మన విశాఖ 11వ యోగా దినోత్సవ సంబరాలకు వేదిక అయ్యింది. మోదీ సమక్షంలో, గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబు నాయుడు కృషితో ప్రపంచ రికార్డుకు వేదికగా నిలిచింది”న్నారు.

### విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు



విశాఖ వేదికగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ విశిష్ట కార్యక్రమంలో దేశ ప్రధానినరేంద్ర మోదీ తోపాటు గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్రీడాకారులు, యోగా సంఘాలు, నౌకాదళం, కోస్ట్ గార్డు సభ్యులు, పారిశ్రామికవేత్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వీరంతా విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు సామూహిక యోగా ప్రదర్శనలు చేశారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దాదాపు 2 లక్షల మంది ఆసనాలు వేశారు. సముద్రంలో యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది, వారి కుటుంబాలు వేసిన యోగసనాలు అందరినీ ఆకర్షించాయి. అంతకు ముందు ప్రధాని మోదీ యోగా స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేశారు.

# చంద్రబాబు ముఖంలో అదే క్రూరత్వం, కుటిలత్వం

-మొదటిపేజీ తరువాయి

తీరుతో తీరుతో ఆక్వా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు ఒక్క మంచి పని అయినా చేశారా?. చివరకు సమస్యలపై కేంద్రాన్ని నిలదీసేందుకు ఆయనకు ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా లేకుండా పోయింది. సీఎంగా చంద్రబాబు పని అయిపోయింది. జగన్ మొన్నీమధ్యే వెళ్లి వచ్చాక కేంద్ర మంత్రి వెళ్లి పొగాకు రైతులను కలిశారు. గతంలో గిట్టుబాటు ధరలు లేకపోతే జగన్ పిలిచి చర్చలు జరిపేవారు. గిట్టుబాటు ధర వచ్చేదాకా చేయాల్సిందంతా చేసేవారు. కానీ, ఈ ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదు. కేవలం మీడియా హైప్‌తోనే చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. కూటమి పాలనలో వీధుల్లోనే గంజాయి అమ్ముతున్నారు. కుప్పంలో జరిగే అరాచకాలు చంద్రబాబుకి కనిపించడం లేదా?. పోలీసుల వ్యవస్థను భ్రష్టు పట్టించారు. అమాయకులపై, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై పోలీసులు తమ ప్రతాపం చూపిస్తున్నారు. తప్పుడు కేసులు పెట్టి వైఎస్సార్‌సీపీ శ్రేణుల్ని ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారు.

అడిగితే తాట తీస్తా! అంటూ చంద్రబాబు మాట్లాడిన మాటలను సజ్జల వీడియో ప్రదర్శించి చూపించారు.

?హిప్నటిస్ట్ తరహాలో చంద్రబాబు ప్రవర్తన ఉంటోంది. చంద్రబాబు తాను చేసే తప్పులను ఎదుటి వారిపై నెడతారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏది జరిగినా జగన్‌పై నెపం వేసే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారు. యోగా డే పేరుతో తండ్రీకొడుకులు డ్రామాలు చేస్తున్నారు. యోగా బాగా అలవాటు ఉండేవారికి స్థితప్రజ్ఞత? కనిపిస్తుంది. కానీ, చంద్రబాబు మోహంలో అదే క్రూరత్వం, కుటిలత్వం కనిపిస్తున్నాయి.



### చంద్రబాబు యోగా డే పేరుతో హైడ్రామా చేస్తున్నారు

చంద్రబాబు ఏడాది పాలనంతా డొల్లా. ఆయనకు అధికారం అంటే బాధ్యత లేదు. లేని స్కాం పేరు చెప్పి డ్రామా చేస్తున్నారు. ఐదేళ్లు లిక్కర్‌స్కాం పేరుతో కథ నడిపిస్తారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మద్యం మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. చంద్రబాబు పాలనలో అన్ని వ్యవస్థలు విఫలం అయ్యాయి. ఆయన అధికారంలో వచ్చాక అనేక పథకాలకు కోత పట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ప్రజలు తప్పకుండా చంద్రబాబుని నిలదీస్తారు.

వైఎస్సార్‌సీపీ వేసిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పడం లేదు. చంద్రబాబుకి అసలు పరిపక్వతే లేదు. ప్రెస్ మీట్‌లో జగన్ అడిగిన ప్రశ్నలకు బాబు సమాధానం ఇవ్వడం లేదు. భూస్థాపితం చేస్తారట.. తాట తీస్తారట.. ఇవేనా ఆయన ఇచ్చే సమాధానాలు. రప్పా రప్పా ఫ్లకార్డులపై నానా రాద్ధాంతం చేస్తున్నారు. ఆ ఫ్లకార్డు పట్టుకుంది టీడీపీ కార్యకర్తే. పవన్ కళ్యాణ్ ఎక్కడ రాష్ట్రంలో ఆయన ఎక్కడా కనిపించడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో వైఎస్ జగన్ నిబద్ధతతో ఇచ్చిన హామీలు అమలు చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక లక్షా 67 వేల కోట్లు అప్పు చేశారు. ఎన్నికల సమయంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ఇంటింటికీ బాండ్లు పంపిణీ చేశారు. ఇప్పుడది చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు. ఆ హామీలు అమలు చేసేదాకా ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ ప్రశ్నిస్తూనే.. పోరాడుతూనే ఉంటుంది అని సజ్జల ఉద్ఘాటించారు.

# నెల రోజులు ‘యోగా’ర్పణం

ప్ర గతనెల 21న చేపట్టిన యోగా ప్రచారపర్వం శనివారంతో ముగిసింది. మోడీని ప్రసన్నం చేసుకునేందుకు జనాన్ని వాడుకోవాలన్న కూటమి ప్రభుత్వ వ్యూహం నెరవేరింది. ఇందుకోసం అధికారులు మొదలుకుని, చిరుద్యోగుల వరకు ఎంతో శ్రమించారు. శిబిరాలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. బదిలీల్లో రాజకీయ సిఫార్సులను పక్కన బెట్టినందుకు ఒకరిద్దరు ప్రజాప్రతినిధులు ఒకానొక సందర్భాల్లో అలకబూనినప్పటికీ అధికారుల పగడ్బందీ ప్రణాళిక వల్ల దారికి రాక తప్పలేదు. విశాఖ సముద్రతీరంలో శనివారం నిర్వహించిన యోగా డే కార్యక్రమానికి జిల్లా నుంచి 750 బస్సుల్లో జనాన్ని తరలించారు.అనుకున్న ప్రకారం జనాన్ని తరలించినప్పటికీ, వారిలో యోగా చేసిన వారు అంతంత మాత్రమే. ఈ సందర్భంగా బస్సులన్నీ యోగా డే నిర్వహణకు తరలించడంతో జనం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నెల రోజులుగా అధికార యంత్రాంగాన్ని ఇదే పనిలో పెట్టడం వల్ల జనం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమస్యలన్నీ పక్కదారిపట్టాయి.చివరిరోజు హంగామా పట్ల విమర్శలు వెల్లువిరుస్తున్నాయి. ‘మోడీ వస్తే మాత్రం ఇంతమంది జనాలను తరలించడం, నెలరోజుల పాటు ఇతర పనులను పక్కనబెట్టడం’ అవసరమా? స్కూళ్లకు కూడా సెలవులు ఇచ్చేశారు? అంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పబ్లిక్ టాక్ వినిపించింది.గడిచిన వారం రోజుల్లో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు వచ్చి యోగా డేకు ప్రజల్ని తరలించడానికి సమీక్షలు పెట్టుకున్నారే తప్ప, ఆయా శాఖల వారిగా జనం ఎదుర్కొంటున్న సమస్యలపై మాత్రం ఏమాత్రం చర్చించలేదనే విమర్శలు తారా స్థాయికి చేరాయి. నోరు విప్పితే రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు కూడా పుట్టడం లేదంటున్న ప్రభుత్వం యోగా పేరిట రూ.కోట్లు ఖర్చు చేయడానికి ఎలా వచ్చాయంటూ జనం నుంచి తీవ్ర అసహనం వ్యక్తమౌతోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువతీ యువకులు అల్లాడిపోతుంటే యోగా చేసుకుంటే మానసిక ప్రశాంతత పొందవచ్చంటూ ప్రచారం చేయడం ప్రజల్ని తప్పుదారి పట్టించడమేనన్న వారూ లేకపోలేదు. వాస్తవానికి మన జిల్లాలో పేద కుటుంబాలే అధికం.తినడానికి తిండి కూడా లేనివారెందరో. తినడానికి తిండిలేక జనం అల్లల్లాడిపోతుంటే%ొ%. తిన్నది అరిగించుకోమన్నట్టు యోగా డేకు తరలించారు. మింగ మెతుకు లేకపోయినా మీసానికి సెంపంగి నూనె రాసుకుని మరీ రమ్మన్నట్టుగా రోజువారీ కూలి పని వదులుకుని మరీ యోగాకు రావల్సిందేనంటూ పట్టుబట్టారట. డ్వాక్రా మహిళల్ని బెదిరించి, ఉపాధి హామీ కూలీలను మభ్యపెట్టి తీసుకెళ్లడం గొప్పవిషయమేమీ కాదని కూడా చాలా మంది నోట వినిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గడిచిన ఏడాదిలే చేసిందేమీ లేక జనాన్ని ఈ రకంగా మభ్యపెట్టి నెలరోజులపాటు కాలక్షేపం చేశాయని, లేదంటే యోగాడే ఘనంగా నిర్వహించడం, యోగా నిర్వహణకు గ్రామాలు, పట్టణాల్లో తగిన సదుపాయాలు కల్పించడం ద్వారా చిత్తశుద్ధి ప్రదర్శించేదని జనం చెప్పుకుంటున్నారు. యోగా డే నిర్వహణ గిన్నిస్ బుక్‌కు ఎక్కించాలన్న తపన వెనుకబడిన ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసేందుకు ఉంటే బాగుండేదని పబ్లిక్ టాక్ వినిపిస్తోంది.

# ఏపీలో రఫ్ఫా..రఫ్ఫా రాజకీయాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కుతున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్ష్యమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది. మానవతను పెంపొందించే సామూహిక ప్రక్రియ అధికారంలో ఎవరున్నా... నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే

## సరికొత్త చరిత్ర..

-మొదటిపేజీ తరువాయి

మోదీ యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.

### అందరికీ అభినందనలు

యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారని తెలిపారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్లమంది యోగా చేసినట్లు వెల్లడించారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని.. నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ సీఎం అభినందనలు తెలియజేశారు.

### ప్రధానికి సీఎం కృతజ్ఞతలు

11వ అంతర్జాతీయ యోగా దే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని తెలిపారు. యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరని.. ప్రధాని ప్రశంసలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రానికి ఒక కొత్త దిశ

ఏపీలోని విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంపై మంత్రి నారా లోకేష్ తాజాగా స్పందించారు. ఈ కార్యక్రమం నిర్వహణపై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రుల కోరికలను నెరవేర్చుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగాంధ్ర విజయవంతంగా నిర్వహించబడటంతో, మాకు గురుతర బాధ్యత నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నెలకొల్పినట్లు చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అట్రాక్షన్ గా నిలిచిందన్నారు.

### అనుకున్న దానికంటే..

ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించామని, ఆశించిన దాని కంటే ఎక్కువ మంది దీని కోసం వచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లనే యోగాంధ్ర విజయవంతమైందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రధాని మోదీ అభినందించడం తనకు చాలా ఆనందంగా ఉందని, ఆయన పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారని వెల్లడించారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే యోగాంధ్ర ప్రశాంతంగా ముగిసిందన్నారు. ప్రధాని వ్యాఖ్యలను బాధ్యతగా స్వీకరిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

### 99 పైసలకే ఎకరా భూమి

‘యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రుల విజయం. అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరిస్తాం. దక్షిణ భారతదేశంలో ఉన్నతమైన ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని’ మంత్రి లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఐటీని ప్రోత్సహించాలంటే మెరుగైన సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. 99 పైసలకే ఎకరా భూమి ఇవ్వడం వల్ల టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రంలోకి వచ్చాయని మంత్రి లోకేష్ వివరించారు.

### రాష్ట్రానికి ఒక కొత్త దిశ

ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రాష్ట్రం ఆర్థిక స్థితిని మెరుగుపరచడం వంటి అంశాలు ముఖ్యమైనవని ప్రస్తావించారు మంత్రి లోకేష్. మా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. యువతకు మంచి అవకాశాలు కల్పించడం, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడటమే మా లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధంగా యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక కొత్త దిశను చూపించిందన్నారు. ప్రజల చైతన్యం, ప్రభుత్వ చర్యలు, ప్రైవేట్ రంగం సహకారం కలిసినప్పుడు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు నారా లోకేష్.

## విశాఖ వేదికగా యోగాంధ్ర వరల్డ్ రికార్డ్

-మొదటిపేజీ తరువాయి

విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఒక్క విశాఖలోనే కాక ఏపీవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికి పైగా ప్రజలు యోగాసానాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారని అన్నారు. ప్రజలు, కూటమి నేతలు, అధికారులు సమన్వయంతో యోగాంధ్రని విజయవంతం చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో శనివారం తెల్లవారుజామునే యోగాలో పాల్గొనేందుకు ప్రజలు తరలివచ్చారని %ఎవీ=ణూా% చైర్మన్ ఎంపీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలకు ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చే గౌరవం ఇదని అన్నారు. విశాఖపట్నం వేదికగా యోగా దినోత్సవం గిన్నిస్ రికార్డ్ సాధించటం దేశానికి గర్వకారణమని ఉద్ఘాటించారు. ప్రజలు, యోగా సాధకులు స్వచ్ఛందంగా యోగాంధ్రలో పాల్గొన్నారని తెలిపారు ఎంపీ ప్రణవ్ గోపాల్. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని ఎంపీ ప్రణవ్ గోపాల్ అన్నారు. అందుకు ప్రజలు తమవంతు సహకారం యోగాలో పాల్గొని అందించారని చెప్పారు. యోగాంధ్రతో ప్రపంచం అంతా విశాఖపట్నం వైపు చూసిందని వెల్లడించారు. యోగాంధ్రతో విశాఖపట్నం ఖ్యాతి మరోసారి ప్రపంచానికి తెలిసిందని తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్రని విజయవంతం చేసిన ప్రజలకు, కూటమి నేతలకు, అధికారులకు ఎంపీ ప్రణవ్ గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## పేరంట్స్‌ను వదిలేసిన వారికి బుద్ధిచెప్పిన ఆర్డీఓ

**కడప :** ఆస్తులు చేతికి వచ్చే వరకు అమ్మానాన్న ఆస్తులు చేతికి వచ్చిన తర్వాత మూసలోళు చేతకాని వాళ్లు అయిపోతున్నారు. వృద్ధాప్యంలో వారిని సరిగా చూసుకోవాల్సిన బిడ్డలు పట్టించుకోని ఘటనలు చాలా చూశాం. అలాంటి బిడ్డలకు గట్టిగా బుద్ధి చెప్పారు జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ. ఆస్తులు ఉన్నా లేకపోయినా కన్నవాళ్లను చూసుకోవడం పిల్లల బాధ్యత అని చెప్పుకొచ్చారామె. ప్రొద్దుటూరుకు చెందిన మాలేపాటి మోహున్మురావు, గౌరమ్మ దంపతులు ఏదో చిన్న వ్యాపారం చేసి డబ్బులు కూడబెట్టారు. ఐదుగురు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశారు. వయోభారంతో వ్యాపారం సాగడం లేదు. దీంతో దాన్ని ఆపేశారు. తమను సాకుతారన్న ఆశతో రంగయ్యగారి సత్రంవీధిలో ఉన్న ఇంటిని ఏడాది క్రితం పిల్లలకు రాసి ఇచ్చేశారు. ఈ మేరకు గిఫ్ట్ డీడ్ రాసి ఉంచారు. ఆస్తి తమ చేతికి రావడంతో కుమార్తెలు తమ నిజస్వరూపం చూపించారు. తమ పేరు మీద ఆస్తి వచ్చేసరికి తల్లిదండ్రులను పట్టించుకోవడం మానేశారు. తిండి కూడా పెట్టడం లేదు. వాళ్ల అనారోగ్య సమస్యలకు మందులు కూడా ఇవ్వకుండా హింసించారు. వేరే గత్యంతరం లేకపోవడంతో ఆ ముసలిదంపతులు స్వచ్ఛంద సంస్థలు, ఇరుగుపొరుగువారి సహాయంపై ఆధారపడ్డారు. వాళ్లు వేస్తే తినడం లేదంటే పస్తులు ఉంటున్నారు. ఇలా ఎన్నిరోజులు ఇబ్బంది పడటమో అర్థం కాకపోవడంతో ఆ దంపతులు ఇద్దరూ కొన్ని రోజుల క్రితం వృద్ధాశ్రమంలో చేరారు. అక్కడ చేరిన తర్వాత పిల్లలు పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. కనీసం ఎలా ఉన్నారనే ధ్యాస కూడ లేకుండాపోయింది. ఎన్ని రకాలుగా విషయానని చేరవేసినా బిడ్డల ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో కొందరి సలహా మేరకు ఉన్నతాధికారులను ఆశ్రయించారు మోహన్‌రావు, గౌరమ్మ దంపతులు. స్థానికంగా ఉన్న అధికారులతో మాట్లాడి విషయాన్ని ఆర్డీవోకు చేరవేశారు. మోహన్‌రావు, గౌరమ్మ దంపతులు విషాద గాథను విన్న ఆర్డీవో సాయిశ్రీ వెంటనే స్పందించారు. ఈ దంపతులతోపాటు వారి కుమార్తెలకు నోటీసులు జారీ చేశారు. అయినా వాళ్లు రాలేదు. ఫిబ్రవరి 22,మార్చి 12, 29, ఏప్రిల్ 19వ తేదీల్లో విచారణ జరిపారు. ఏ విచారణకి కూడా ఐదుగురు కుమార్తెల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా రాలేదు. మోహన్‌రావు, గౌరమ్మ దంపతులపై తమ బిడ్డలకు ఏ మాత్రం ప్రేమ ఉందో తెలుసుకున్నారు అర్డీవో. వాళ్లను సరిగా చూసుకున్న ఆధారాలు కూడా లేకపోవడంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. కుమార్తెలకు ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. తిరిగి ఆ ఇల్లు మోహన్‌రావు, గౌరమ్మ దంపతులకు దక్కేలా ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ఆ పత్రాలను ఆ వృద్ధ

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం 22 జూన్ 2025




www.viswam voice.com

# మనసు శరీరాన్ని నియంత్రించేదే యోగా బత్తుల

## - ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మనసు శరీరాన్ని నియంత్రించి జీవన ప్రమాణాన్ని పెంచడానికి యోగా ఉపకరిస్తుందని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజానగరం నియోజకవర్గంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించారు. కోరుకొండ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన యోగా శిబిరానికి బత్తుల ముఖ్యఅతిథిగా విచ్చేశారు. యోగా అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో మనిషి అనేక రుగ్మతలకు గురవుతున్నాడని, తద్వారా చిన్న వయసులోనే అనేక అనారోగ్యాలకు గురవుతున్నాడన్నారు. వీటన్నిటిని అధిగమించి ఆరోగ్యంగా ప్రశాంతమైన జీవనం సాగించడానికి యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతిరోజు ఉదయాన్నే యోగ చేస్తే మనసుకు ప్రశాంతత చేకూరుతుందని, చక్కటి దేహదారుఢ్యంతో పాటు రుగ్మతలు తొలగు తాయన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావడానికి ఒక మొక్క నాటాలని, స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛభారత్ పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. కోరుకొండ



మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా సర్పంచులు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, వ్యవసాయ ఏడిఏ మల్లికార్జునరావు, విద్యాశాఖఅధికారి టి కుశ లోవ దొర, డిప్యూటీ తాసిల్దార్ సాయిరాం, ఎన్డీఏ నాయకులు మేడిశెట్టి శివరాం, బదిరెడ్డి దొర, శ్రీరామ్, ముక్కా



రాంబాబు, అడపా శ్రీనివాస్, పరస శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఘనంగా యోగా దినోత్సవం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించు చున్న యోగాంధ్రలో భాగంగా సీతానగరం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మరియు మండల స్థాయిలో గవర్న మెంట్ హై స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ మునకు మండల ప్రత్యేక అధికారి బి రాంప్రసాద్, ఎంపీపీ గుర్రాల జోష్న, ఎంపీడీవో ఎం భారతి, తహసిల్దార్ ఏ శ్రీనివాస్, సీతానగరం గ్రామపంచాయతీ సర్పంచ్ ముత్యాలు, సీతానగరం మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు వారి సిబ్బంది, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ విద్య,ఇంజినీరింగ్ ఉద్యోగాలపై అవగాహన సదస్సు.



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం లోని శుక్రవారం స్థానిక వెంకటేశ్వర నగర్, జేకె గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు, ఇంజనీరింగ్ విద్యపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సమావేశాని కి రాజమండ్రి పరిధిలోని శశి, శ్రీ చైతన్య, నారాయణ, ఆదిత్య, విద్యానిధి తదితర కాలేజీల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విద్యలో విద్యార్థులు అభ్యాసంలో నేర్చుకోవాల్సిన ముఖ్యమైన నైపుణ్యాలు, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మార్గాలు, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్న అవకాశాలు, మరియు మంచి ఉద్యోగాల్లో స్థిరపడే విధానం గురించి స్పష్టమైన మార్గదర్శనం ఇవ్వబడింది. ఈ సందర్భంగా కైట్ కాలేజ్ ప్రతినిధులు తమ ప్లేస్‌మెంట్ విజయాలు, ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్‌లు,ప్రాజెక్ట్‌లు,శిక్షణా కార్యక్రమాలపై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు బి.టెక్ విద్యార్థుల భవిష్యత్తుపై అవగాహన పెరిగేలా స్పష్టమైన సమాచారం ఇచ్చారు. ఈ సమావేశం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. విద్యార్థుల కెరీర్ నిర్మాణంలో ఇది ఒక దిశానిర్దేశకంగా నిలిచినట్లు పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కైట్ చైర్మన్ విశ్వం, ఐశ్వర్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూ ప్రొఫెసర్ కేవీఎస్జి మురళీ కృష్ణ, ప్రసిద్ధ స్పీకర్ ప్రదీప్ కొండిపర్తి, సరస్వతి, కైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేవతి, కైట్ - డబల్యు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ, కైట్ డీన్ మరియు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామ్ కిరణ్, ప్రొఫెసర్ జి. రాజేంద్ర బాబు, ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు మరియు కైట్ బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెదుళ్ళపల్లి హైస్కూల్లో ఘనంగా యోగ దినోత్సవం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం వెదుళ్ళపల్లి హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజానగరం నియోజకవర్గం ఇన్చార్జ్ కంటిపూడి వీరన్న చౌదరి , బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి కరుటూరి విశ్వనాథం , సీనియర్ నాయకులు మద్దాల కొండలరావు సెక్రటరీ, సిబ్బంది మరియు గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంగలపూడి గ్రామ సచివాలయం ఎదుట 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందడి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో వంగలపూడి గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కొంచా అన్నపూర్ణ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొంచా అన్నపూర్ణ మరియు మాజీ జడ్పిటిసి కొంచా చంద్రభాస్కరరావు మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటు న్నారని అన్నారు. గ్రామ ప్రజలు దీని పట్ల చాలా ఉత్సాహంగా ఉన్నారనీ ఈరోజు ఉదయం 6.30 నుంచి ఉదయం 8 గంటల వరకు గ్రామంలో సామూహిక యోగా ప్రదర్శనలు నిర్వహించామని అన్నారు. ఈ సంవత్సరం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒకే భూమికి యోగా,ఒకే ఆరోగ్యం అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నారని ఇది వ్యక్తిగత శ్రేయస్సు మరియు గ్రహ ఆరోగ్యం విడదీయరాని విధంగా ముడిపడి ఉన్నాయనే కీలకమైన సత్యాన్ని ప్రతిధ్వనిస్తుందని అన్నారు.యోగా శరీరాన్నిబలపరుస్తుం దని, మనస్సును ప్రశాంతపరు స్తుందిని మరియు రోజువారీ జీవితంలో అవగాహన మరియు బాధ్యతను పెంచుతుందని ఈ బుద్ధిపూర్వకత ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన జీవనశైలిని ఎంచుకోవడానికి అనుమతిస్తుందని మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవడంలో, మనం భూమిని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభిస్తామని అన్నారు. యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన ఒక పురాతన శారీరక,మానసిక



మరియు ఆధ్యాత్మిక అభ్యాసం అని 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించిందని మరియు దీని అర్థం చేరడం లేదా ఏకం చేయడం అని ఇది శరీరం మరియు చైతన్యం యొక్క ఐక్యతను సూచిస్తుందని తెలిపారు. మన ఆరోగ్యానికి మరియు మన శ్రేయస్సుకు విలువైన సమగ్ర విధానం యోగా కేవలం వ్యాయామం గురించి కాదు ఇది మీతో, ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వ భావాన్ని కనుగొనడానికి ఒక మార్గం మని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అడ్డాల వీరాంజనేయ ప్రసాద్ ను పరామర్శించిన బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామానికి చెందిన, అడ్డాల వీరాంజనేయప్రసాద్ ఇటీవల అనారోగ్యం కారణంగా వైద్యం పొందుతున్నారని తెలుసు కున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి రఘుదేవపురం లోని వారి స్వగృహానికి వెళ్లి, పలకరించారు. త్వరగా కోలుకోకుంటారని మనస్ఫూర్తిగా చెబుతూ, మనోధైర్యంతో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆదిత్య వాలంటీర్లు యోగాసాధన




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక జ్ఞాన సరస్వతి దేవాలయం మరియు సరస్వతి ఘాట్ వద్ద శనివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కుని 200 మంది ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు యోగ సాధనలో పాల్గొన్నారు. యోగా మాస్టర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్టేట్ హెడ్ కమిషనర్ ఫర్ అగ్రికల్చర్ శ్రీ ఢిల్లీ రావు విచ్చేశారు. వారి చేతుల మీదుగా యోగాలో పాల్గొన్న 200 మంది వాలంటీర్లకు ధ్రువ పత్రాలు అందజేశారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మరియు డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు రూపకల్పనతో జరిగిన ఈ కార్యక్రమంలో సరస్వతి పీఠం వ్యవస్థాపకులు,గౌతమి ఘాట్ ఆధ్యాత్మిక సంఘ కార్యదర్శి తోట సుబ్బారావు వాలంటీర్లకు యోగా కు టీ షర్టు బహుకరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ పీ.వి. కృష్ణా రావు,నీలం వెంకట శ్రీనివాస్, గంటి కామాక్షి యోగా శిక్షణ లో వాలంటీర్లు తర్ఫీదు పొందారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ , పోలు కొండ సాయి పాల్గొనగా,డా. బి హెచ్. వి. రమాదేవి, కె. మహేశ్వరి సహకరించారు. యోగాలో పాల్గొన్న సుమ,వినయ్,యశస్వి,సూర్య నాయుడు తమకు ఈ యోగాలో ఎంతో మానసిక ప్రశాంతత దొరికిందని తాము ఇవి మరికొందరికి నేర్పి వారు కూడా జీవన పయనంలో సంతోషంగా ఆరోగ్యంగా ఉండే విధంగా చూడగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం గా పూర్తి చేసినందుకు ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణికుమార్, ఎస్. కె.ఎన్.రెహమాన్,చంద్రశేఖర్,రామకృష్ణలు పాల్గొన్న వారిని పేరుపేరునా అభినందించారు.

## రాజమండ్రిలో అరబిక్ షవర్మా కార్నర్ ప్రారంభం

### గుంటూరు వారి బాబాయి గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో షవర్మా కార్నర్ సెంటర్ ప్రారంభం

### జేఎన్ రోడ్ లోని విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా షవర్మా ప్రియుల కోసం అందుబాటులో






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అరబిక్ షవర్మా రుచులు గోదావరి తీరం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం జే.ఎన్.రోడ్ లోని విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా గుంటూరు బాబాయ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో 36వ షవర్మా కార్నర్ సెంటర్ ను శనివారం ప్రారంభించారు. బాబాయి షవర్మా కార్నర్ సెంటర్ అధినేతలు శివ సాయికృష్ణ, హరి లు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంగా ఆంధ్ర రాష్ట్రంలో షవర్మా రుచులు అందిస్తున్న బాబాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో గోదావరి తీరం రాజమహేంద్రవరంలో 36వ బ్రాంచ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. తమకు బ్రాంచీలు ఒంగోలు, గుంటూరు, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాలలో 36 చోట్ల ఉన్నాయని తెలిపారు. అరబిక్ చెప్ ల ( వంట వారి) చేతి రుచులతో షవర్మ ప్రియులకు అందిస్తున్నామని తెలిపారు. తమ షవర్మా కార్నర్ సెంటర్ లో వెజ్, నాన్ వెజ్ షవర్మా లతో పాటు చికెన్ షవర్మ బర్గర్, అరబిక్ బ్రెడ్, రుమాల్ రోటి బిబి క్యు షవర్మ, సాండ్ విచ్, చికెన్ షవర్మ బర్గర్, చికెన్ షవర్మ అరబిక్, ఎస్ పి ఎల్ చికెన్ షవర్మ రుమాల్ రోటి, ఎస్ పి ఎల్ బి బి క్యు రుమాల్ రోటి, వెజ్ రుమాల్ రోటి తదితర షవర్మ రకాలు లభిస్తాయని తెలిపారు. రుచులు చూసి తమ నూతన వ్యాపారాన్ని ఆదరించాలని బాబాయి షవర్మా కార్నర్ సెంటర్ అధినేతలు శివ సాయి కృష్ణ, హరి లు కోరారు. తమ వద్ద ఫ్రాంచైజీ లు కోరేవారు సెల్ ఫోన్ నెంబర్: 9963316104, 8885665577 నెంబర్ల లో సంప్రదించాలని కోరారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయం ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ,పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.మంగళవారం ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.... యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని,

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# జూలై 12న ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ..

## ప్రవీణ్ పగడాల కేసు రిట్కైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలి

## హత్య అని మేము అంటున్నాం, నిజాలు నిగ్గుతేల్చాలి : మాజీ ఎంపీ జి.వి హర్షకుమార్ వెల్లడి

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ బహిరంగ సభను జూల్కె 12వ తేదీన రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నట్టు మాజీ ఎంపీ జివి హర్షకుమార్ వెల్లడించారు. కాకినాడకు చెందిన ఇజ్రాయేలు అనే వ్యక్తి రూపొందించిన ప్రచార సాంగ్‌ను హర్షకుమార్ శనివారం స్థానిక రాజీవ్ గాంధీ విద్యాసంస్థల ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో విడుదల చేసారు. ప్రగడాల చనిపోయిన విధానంపై చాలా మంది ఇది హత్యే అని పాటలు...కవితలు రాస్తున్నారని తెలిపారు. పోలీసులు దొంగ సీసీ ఫుటేజ్ లు పెట్టీ... తాగుబోతు పేరుతో ఆయన వ్యక్తిత్వానికి భంగం కలిగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈరోజు వరకు కూడా పోస్టుమార్టం రిపోర్ట్.. అటాప్సి రిపోర్ట్ రిలీజ్ చేయకుండా నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు.గతంలో బహిరంగ సభను జరగకుండా నోటీసులతో ఆపించేశారని మళ్లీ సభ నిర్వహించడానికి హైకోర్టును ఆశ్రయించామని వివరించారు. జూల్కె 12వ తేదీన ప్రవీణ్ ప్రగడాల బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.రీ పోస్టుమార్టంతో పాటు ప్రవీణ్ ప్రగడాల మరణాన్ని కచ్చితంగా ఒక రిట్కైర్డ్ జడ్జితో విచారణ జరగాలని హైకోర్టులో పబ్లిక్ లిటిగేషన్ పిటిషన్ వేశానని, ప్రజలు ఇది హత్య అనుకుంటే నేషనల్ అప్రెస్డ్ క్లాస్ ట్రస్ట్



(ఎన్ఓసి) ద్వారా 98491 97923 నెంబర్ కి 10 రూపాయల చొప్పున పంపించాలి అని విజ్ఞప్తి చేసారు. అన్ని చర్చిల్లో ప్రత్యేకంగా స్కానర్‌తో పాటు, మా మనుషులకు కూడా పెడతామని పేర్కొన్నారు. కేసు విచారణ హర్షకుమార్ ఇంట్రెస్ట్ కాదని, ప్రజల ఇంట్రెస్ట్ అని దీని ద్వారా వచ్చిన ఫలితాన్ని కోర్టుకు విన్నవిస్తామన్నారు. కూటమి అధికారంలోకి వస్తే తల్లికి వందనం పథకం కింద ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు 15 వేలు ఇస్తామన్నారు.. అదికూడా ఒక సంవత్సరం పూర్తయ్యాక 13 వేలు మాత్రమే వేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో జగన్ అమ్మఒడి పేరుతో అమలు చేసిన విధంగా కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఎవరికైనా పూర్తిగా పదిహేను వేలు ఎకౌంట్లో పడితే.. వాళ్ల ప్రూఫ్స్ తో వస్తే నేనే క్యాష్ ప్రైజ్ కింద 15 వేలు ఇస్తానని,సూపర్ సిక్స్ హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదని, నిరుద్యోగ భృతి 3 వేలు, మూడు గ్యాస్ సిలిండర్లు, 20 వేలు రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల ఖాతాల్లో నెలకు 1500 ఇలా ఏదీ నేరవేర్చలేదని విమర్శించారు. పోలవరం పూర్తి కాకుండా 81 వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టును చేపట్టడం ఎంత వరకు సమంజసమని, కమీషన్లు దండుకోవడానికి ఈ కొత్త ప్రాజెక్టు అంటూ ఆరోపించారు. ధనుష్ కుబేర సినిమా తరహాలో ఓఎన్‌జిసిసి కేజీ బేసిన్ లో కూడా దొంగలు పడ్డారని సుమారు 19 వేల కోట్ల విలువైన గ్యాస్ నిక్షేపాలను అంబానీ సంస్థ దోచుకుని పోయిందని దీనిపై ఇంతవరకు ఆ కంపెనీకి శిక్ష వేయడానికి కూడా ప్రయత్నించకపోవడం దారుణమన్నారు. చట్టంలో ఉన్న లొసుగుల్ని అడ్డుపెట్టుకుని చేసిన ఈ దురాగతాన్ని, దోపిడిని ప్రజలు గ్రహించాలని హర్షకుమార్ కోరారు. సమావేశంలో ఆయన తనయుడు జి.వి శ్రీరాజ్, సాల్మన్ రాజు, రాయుడు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం యోగా సాధన చేయడం ద్వారా మంచి ఆరోగ్యం

### స్వచ్ఛఆంధ్రా..స్వర్ణఆంధ్రా ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే గోరంట్ల

### యోగా ఆంధ్రా సాధనలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలను అందచేసిన ఎమ్మెల్యే గోరంట్ల




**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం జాతీయ రహదారి పై యోగాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా,11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో విశాఖపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరులు శాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించే యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా యోగాంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. విశాఖపట్నం వేదికగా మూడు లక్షల మంది తో యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతినిత్యం యోగా సాధన చేయడం ద్వారా మంచి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయడం, అందులో ప్రజలను స్వచ్ఛందంగా భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. శ్రమదానం చేసే స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా గా మన రాష్ట్రాన్ని తీర్చి దిద్దుదామని పిలుపు ఇచ్చారు. స్వచ్ఛందంగా యోగా సాధన కార్యక్రమం లో భాగస్వామ్యం అయిన వారికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మీదుగా ధ్రువపత్రాలను అందచేసారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిడివో ఆర్మ్‌స్ట్రాంగ్, రూరల్ మండలం ప్రత్యేక అధికారి కే ఎన్.జ్యోతి , ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం.. ఆనంద ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

## యోగా సాధన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు, శుభాభినందనలు

## జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి,ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత దేశంలోని ప్రతి పౌరుడు ఆరోగ్యవంతం గా ఉండటానికి యోగభ్యాసం దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన యోగంధ్ర కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా భాగస్వాములయ్యా రని చెప్పారు. శనివారం ఉదయం స్థానిక గ్రాండ్ ట్రంక్ రహదారి మార్గం ఆర్ ఎమ్ సి సూర్య నమస్కారం పార్క్ లాలా చెరువు సెంటర్ వద్ద 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లా స్థాయి వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగా సాధన కార్యక్రమం నెల రోజులుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో యోగా ప్రయోజనాల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యం అవ్వడం పట్ల అభినందనలు తెలియ చేశారు.గత నెల రోజులుగా ఒక మిషన్ మోడ్ లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, రిజిస్ట్రేషన్స్ చెయ్యడం జరిగిందని తెలిపారు. మే 21 నుంచి రిజిస్ట్రేషన్ చేపట్టి 25 నుంచి యోగా సాధన కార్యక్రమంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 4,500 వేదికల్లో యోగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ లలో ,ఘాట్ లలో,ముఖ్య కూడళ్లలో సచివాలయం పరిధిలో “ 11 వ ఐ వై డి”నీ విజయవంతంగా చేపట్టినట్లు తెలిపారు. యోగా సాధన కార్యక్రమం కింద గురువులుగా నమోదు అయిన వారికి, మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలను జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని దేశ ప్రధాని నరేంద్ర మోదీ ని విశాఖపట్నానికి ఆహ్వానించి ఇంత పెద్ద ఎత్తున యోగా సాధన కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు.ఐ వై డి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయడం జరిగిందన్నారు.యోగా ను



మరింత విస్తృత పరచే విధంగా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు తీసుకుని వెళ్లడం, అందులో ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని సంకల్పించడం, గ్రామ స్థాయి ప్రజల వరకు తీసుకుని వెళ్లడం కోసం దిశా నిర్దేశం చేయడం ముఖ్యమంత్రి పరిపాలన దక్షత కు నిదర్శనం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 10 కోట్ల మంది అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లోనే రెండు కోట్ల మంది పేర్లు నమోదు చేసుకోవడం, పాల్గొనడం ఆరోగ్యం పట్ల ప్రజల్లో ఉన్న అవగాహన కు నిదర్శనం అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడం జరుగుతోంది అని పేర్కొన్నారు. త్వరలో పాఠశాల స్థాయిలో కూడా యోగా ప్రవేశపెట్టడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఎమ్మెల్సీ సోము వీర్రాజు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల నుంచి అధికారులు వరకు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు అయ్యారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డీఆర్ డిఏ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, సీఎంఎం రామలక్ష్మి, ఈఈ మాధవి, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు, విద్యార్థులు, మాజీ సైనికులు, నగర ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# దానవాయిపేట గాంధీ పార్క్ యోగ మిత్ర మండలిచే యోగాంధ్ర

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగాంధ్ర సందర్భంగా స్థానిక దానవాయిపేట గాంధీ పార్క్ యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో జాంపేట శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో యోగాంధ్ర దినోత్సవం నిర్వహించారు. గౌరవ అతిథిగా మాజీ కార్పొరేటర్ వర్రే శ్రీనివాసరావు హాజరయ్యారు. యోగ గురువు సూరపురెడ్డి తాతారావు ఆధ్వర్యంలో యోగ మిత్ర మండలి సభ్యులు ఓంకార నాదంతో ప్రారంభించి, వామప్ ఎక్సర్సైజెస్, సూర్య నమస్కారములు, ప్రాణాయామా, ధ్యానం, చప్పట్లు, నవ్వులతో ఆహ్లాదకరంగా యోగాంధ్ర డే వేడుక చేసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి వర్రె శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీజీ యోగ డే చొరవతో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ప్రకటించారని, 2015 నుంచి 175 దేశాలు యోగా డేలో పాల్గొంటున్నాయని తెలిపారు. ప్రధాని మోడీని ముఖ్యమంత్రి




చంద్రబాబు ఆహ్వానించి,వైజాగ్ ఆర్కే బీచ్ లో యోగాంధ్ర డే నిర్వహించి, ఐదు లక్షల మందితో యోగాంధ్ర నిర్వహించి ఆంధ్ర సత్తా ఏమిటో చూపించారని అన్నారు. యోగా గురువు సూరపురెడ్డి తాతారావు, యోగా శిక్షకులు గీసాల బాపూజీ, గుడి చైర్మన్ శీరా వెంకటేశ్వరరావు, సేనపతి సత్తిబాబు, రొక్కం గోపి, రామానాయుడు, వల్ల సత్తిబాబు, ఈశ్వరి, కళ్యాణి,వెంకటలక్ష్మి, వరలక్ష్మి, అనిశెట్టి పద్మ, ఈశ్వరి భాయ్, హేమశ్రీ, సురేఖ, రాధా కుమారి, అవనిజరత్న కుమారి, అనసూరి శ్రీనివాస్, రామబ్రహ్మం, పామర్తిగోపాలరావు, దుబ్బిరెడ్డి చిన్న వెంకటరావు, రెడ్డి రాజు గారు ఈతలపాటి కృష్ణ, కే శ్రీనివాస్, పాపారావు, ఉప్పులూరి రామకృష్ణ, సంతోష్, వెలిశెట్టి జానకి రామయ్య, ఆలి మొహిద్దీన్, నల్లి సూరిబాబు, స్వీట్ స్టార్ శ్రీను కిలారి శివప్రసాద్,యోగ సభ్యులు హాజరయ్యారు. యోగా గురువు సూరపురెడ్డి తాతారావు దంపతులను మాజీ కార్పొరేటర్ యోగ మిత్ర మండల సభ్యులు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. తాతారావు దంపతులను గుబ్బల గంగాభవాని నూతన వస్త్రాలతో, ఫ్రూట్స్ తో సత్కరించారు. యోగ మిత్రులందరికీ రాగి జావా ట్రాన్స్పోర్ట్ సత్యనారాయణ, మొలకలు పాపారావు, వేరుశనగ అచ్చులు డ్రై ఫ్రూట్స్ మూర్తి, బిస్కెట్స్ మాసవ రపు భాస్కరరావు అందించారు.

## యోగాతో శారీరక వ్యాధులు మానసిక ఒత్తిడి తగ్గుతుంది

### యోగా గురు సరోజని రామారావు, రాజేంద్ర కుమార్

### డా.హిప్నో పద్మాకమలాకర్‌కు ఘన సత్కారం

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** ఇందిరా పార్క్ ప్రాంగణంలో భారతీ య యోగా సంస్థాన్ యోగా గురు సరోజినీ రామారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని యోగా గురు సరోజని రామారావు, శ్రీలత,రాజేంద్ర కుమార్ ,డా.గీత, మానసిక నిపుణులు డా. హిప్నో పద్మా కమలాకర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురు సరోజినీ రామారావు మాట్లాడుతూ, నేటి యువత జీవన పద్మవ్యూహం లో చిక్కుకున్న అభిమన్యులవలె ఉన్నారన్నారు. శారీరక, మానసిక ఒత్తిళ్లను అధిగమించేందుకు యోగా గొప్ప సాధనమని తెలిపారు.యోగ దేహానికి, మనసుకు సరైన జీవరసాయనం అని పేర్కొన్నారు.సంస్థ జోనల్ ఇన్ చార్జి బి.రామారావు మాట్లాడుతూ యోగాను వ్యక్తిగత శాంతికి మాత్రమే కాకుండా, సమాజ శ్రేయస్సుకు దోహదపడే సాధనంగా వివరించారు.డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ, “మనసు అత్యంత చంచలమైనది. దాన్ని నియంత్రించడం ద్వారా మాత్రమే జీవన విజయాన్ని సాధించవచ్చుని చెప్పారు. యోగా అనేది మన చిత్తశుద్ధికి ద్వారా మవుతుంది న్నారు. ఇది శారీరక వ్యాధులనే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు కూడా ఉపయోగపడుతుంది,” అని వివరించారు.సీనియర్ అడ్వకేట్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ, “ఒంటికి యోగా మంచిదేగా అనేది కేవలం సినిమా పాట కాదు. అది జీవన మార్గం కావాలన్నారు. యోగ ద్వారా మనిషి వ్యక్తిత్వ వికాసం, ఆత్మ నియంత్రణ సాధించగలడు,” అని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురు బి.సరోజని రామారావు, డా.గీత, శ్రీలత, హిత, డా.హిప్నో పద్మా కమలాకర్ జి.కృష్ణ వేణి,జ్యోతి రాజా, యశోద,పద్మజ, అనిత, రాజ్య లక్ష్మి, ధనలక్ష్మి, సినియర్ అడ్వకేట్ రాజేంద్ర కుమార్, రాజేంద్ర సింగ్, ప్రకాష్, రాజా నరసింహ, పవన్, వాకర్స్ అసోసియేషన్ మెంబెర్స్ డా.సుధాకర్ యాదవ్ ,శ్రీనివాస్, సాయి రెడ్డి, నరేంద్ర యోగా సాధకులు యోగా అభ్యాసకులు, విద్యార్థులు, మహిళలు, వయోజనులు పాల్గొని ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి యోగ పాఠాలను అమలుచేశారు. కార్యక్రమం మొత్తం జ్ఞాన మార్గాన్ని ప్రసారం చేస్తూ, యోగా ప్రాముఖ్యతను ప్రాచుర్యంలోకి తెచ్చేలా సాగింది. ఈ సందర్భంగా డా.హిప్నో పద్మా కమలాకర్ నీ ఘనంగా సత్కరించారు.



## జాతీయ స్థాయిలో 93వ రాంక్ సాధించిన ఫార్మసీ విద్యార్థి హర్షిత్ రెడ్డి

### – గర్వకారణమని వి జె కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ హర్షం..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్( నైపర్)మొహాలీ పంజాబ్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలో నగరానికి చెందిన ఫార్మసీ విద్యార్థి కొవ్వూరి హర్షిత్ రెడ్డి జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించాడు. జనరల్ కేటగిరీలో 93, ఈ డబ్ల్యూఎస్.కేటగిరిలో 18వ ర్యాంక్ సొంతం చేసుకున్న హర్షిత్ దివాన్ చెరువు వి జె ఫార్మసీ కాలేజీ లో బి.ఫార్మ్ పూర్తిచేసి,ప్రతిష్టాత్మక పోటీలో అత్యుత్తమ ర్యాంక్ సాధించి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో సీట్ తెచ్చుకోవడం,అది కూడా మన ప్రాంతంలో సుదీర్ఘ కాలం తరువాత ఈరకంగా ప్రతిభను చాటడం గర్వకారణంగా ఉందని వి జె కళాశాల మేనేజ్మెంట్ తరపున శ్రీ ఎన్.జగన్మోహన రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ డి. నరేంద్ర తెలిపారు. మన ప్రాంతానికి చెందిన హర్షిత్ రెడ్డి ఉత్తమ ర్యాంక్ సాధించడం పట్ల హర్షం వాయ్క్తంచేస్తూ, రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్ , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, జక్కంపూడి రాజా, జి బి ఆర్ విద్యాసంస్థల అధినేత తేతలి ఆదిరెడ్డి( కొండ బాబు) తదితరులు అభినందించారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## ఏపీపీలుగా నామా సత్యనారాయణ, కనక లింగేశ్వరరావు నియామకం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరిజిల్లా కేంద్రం రాజమండ్రిలోని 5వ అదనపు జిల్లా సెషన్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నామా సత్యనారాయణ 9వ అదనపు జిల్లా సెషన్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరుగా కె.కనకలింగేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా వారు తమను నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎండి ఫరూక్, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు), టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచపల్లి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా బాల వెంకటేష్ లారీ ప్రమాదంలో మృతి

### లారీ సిగ్నల్ లేకుండా అతివేగంగా కారణంగా డ్రైవర్ తప్పిదం అక్కడికక్కడే మృతి

**బిక్కవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం ఉదయం 10 గంటల సమయంలో బిక్కవోలు మండలం పందలపాక గ్రామం 16 ఎకరాల స్థలం వద్ద అనగా మెయిన్ రోడ్డు మీద పందలపాక గ్రామం సచివాలయం 2 లో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న గొల్ల మహంతి బాల వెంకటేష్ అని ఆసామి ఉదయం యోగా కార్యక్రమానికి పాల్గొని తదుపరి బిక్కవోలు,ఎండిఓ ఆఫీస్ కి తన మోటార్ సైకిల్ పై వస్తుండగా వెనుక నుండి వస్తున్న 12 చక్రాలు లారీ ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా స్పీడ్ గా అజాగ్రత్తగా నడపడంతో ముందు లారీ యొక్క ముందు చక్రాలలో పడిపోవడంతో లారీ ముందు చక్రాలు మృతుడు తల మీద నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఈసంఘటనపై బిక్కవోలు పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.??





## వాడపాలెం గ్రామ సర్పంచ్ త్సామా ఆదినారాయణ మూర్తి ఆధ్వర్యంలో యోగా గురువు ఆకుల శ్రీనివాస్



**కొత్తపేట జూన్ 21.విశ్వం వాయిస్ న్యూస్** వాడపాలెం గ్రామ సర్పంచ్ త్సామా ఆదినారాయణ మూర్తి సెక్రెటరీ శ్రీరామ చంద్రమూర్తి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు దీనికి గ్రామ పెద్దలు బండారు బుల్లితాత చీకట్లో అబ్బు బండారు పెద్ద వెర్రియ్య సందీప్ ట్రస్ట్ , గ్రామ ఇతర పెద్దలు గ్రామ ప్రజలు డిప్యూటీ తహశీల్దార్ ,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ,సచివాలయం ఉద్యోగులు,మరియు గ్రామంలో వివిధరకాల విలేజ్ ఫంక్షనరీస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు ఆకుల శ్రీనివాస్ నేర్పిన ప్రాణాయామం వివిధరకాల యోగాలు ప్రజలు చక్కటి శ్రద్ధతో నేర్చుకుని ఈ కార్యక్రమను విజయవంతం చేశారు అని తెలియజేశారు.

## ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల ఆధ్వర్యంలో యోగ దినోత్సవం



కొత్తపేట జూన్ 21. విశ్వం వాయిస్ న్యూస్.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమం వాడవాడలా వైభవంగా జరిగింది. కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. కొత్తపేట మండలం కండ్రిగ గ్రామంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో యోగ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో పలు ఆసనాలు వేయించారు. యోగాసనాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అధికారులు ప్రజలకు వివరించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ ర్యాలీ చేశారు. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి అంటూ పలు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ దూనబోయిన నవదీప, సెక్రెటరీ శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం కోర్ట్ ఆవరణలో యోగాసనాలు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. యోగా గురువు నరేష్ అడ్వకేట్లకు కోర్టు సిబ్బందికి పోలీసు వారితో యోగాసనాలు చేయించారు. కోర్టు సూపర్డెంట్ ఏ. అనిత రాణి మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత లభించడమే కాక మానసిక ఆరోగ్యం కూడా మెరుగు అవుతుందని అన్నారు. యోగాసనాల వల్ల శరీర అవయవాలకు, మనసుకు మధ్య సమన్వయం మెరుగై ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు రోజు యోగా చేస్తే జ్ఞాపక శక్తి పెరిగి మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. యోగా వలన రక్త ప్రసరణ చక్కగా జరుగుతుందన్నారు. శారీరికపరమైన సాధనాలతో కండరాలు దృఢంగా తయారవుతాయి అన్నారు. శారీరిక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాపక్రియను ప్రతి ఒక్కరూ నిత్యజీవన సరళిగా మలుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ జి పి కాశి సిద్ధార్థ కుమార్, ప్యానల్ అడ్వకేట్ కేఆర్ కే రాజు గుత్తుల శ్రీనివాస్ టి శాంతి సుధా గ్రంధి వెంకట రామారావు , కోర్టు సిబ్బంది పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల ప్రణాళికలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ

జగిత్యాల మున్సిపల్ ఉద్యోగులు

**జగిత్యాల :** సంపూర్ణ ఆరోగ్య రక్షణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా జరుపుకొంటుండగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టారు. జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన వందరోజుల ప్రణాళిక లో 20 వ రోజు మెప్మా, సిబ్బంది స్ట్రీట్ వండర్ ఫుడ్స్ ఫెస్టివల్ ను చేపట్టి పాత బస్టాండ్ లో

# ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమే యోగాంధ్ర మన పూర్వీకులు అందించిన వరం యోగ

**కొత్తపేట జూన్ 21. విశ్వం వాయిస్ న్యూస్ :** ఆరోగ్య సంరక్షణర్థం మన పూర్వీకులు యోగ ను మనకు అందించారు. యోగాను అభ్యసించడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. శారీరిక ఉల్లాసానికి మానసిక ఒత్తిడిలకు లోను కాకుండా ఎక్కువ కాలం జీవించటానికి దోహదపడుతుంది. మన పూర్వీకులు ఋషులు యోగా నీ అభ్యసించి ఆరోగ్యంగా జీవించారు. భారతదేశంలో పుట్టిన యోగ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ప్రపంచ దేశాలలో యోగాను అభ్యసిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా యోగ ఉన్నప్పటికీ మరింతగా ప్రాచుర్యంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందరూ యోగాను అభ్యసించి ఆరోగ్యలబ్ది పొందాలని కోరుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతిష్టాత్మకంగా "యోగాంధ్ర" కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వ చేపట్టింది.దీనికి ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అతిరథ మహారథులతో ఐదు లక్షల మంది జనాభాతో ప్రపంచ రికార్డు నెలకొల్పే విధంగా ఈ కార్యక్రమం చేస్తున్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇచ్చిన పిలుపుమేరకు కొత్తపేటలో సీనియర్ టిడిపి నాయకులు గుబ్బల మూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణమునందు కోచ్



గుబ్బల సుబ్రహ్మణ్యం ద్వారా యోగాను అభ్యసించడం జరిగింది.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన యోగాంధ్ర భాగస్వాములవ్వడం అదృష్టం

**కొత్తపేట జూన్ 21.విశ్వం వాయిస్ న్యూస్ :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర 2025 లో భాగస్వాములవ్వడం మనందరి అదృష్టంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ప్రపంచానికి భారతీయ సంస్కృతి యొక్క గొప్పదనాన్ని ఈ కార్యక్రమం మరో మారు చాటి చెప్పిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రివర్గ సభ్యులతో సహా సహచర ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, అశేష ప్రజానీకం పాల్గొన్న యోగాంధ్ర కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ యోగాంధ్ర ఇన్చార్జిగా తాను భాగస్వామి కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వ్యాధులకు దూరంగా ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి, శరీరాన్ని, మనస్సును అదుపులో ఉంచుకొని భావోద్వేగాలను నియంత్రించడానికి అద్వితీయ సాధనంగా యోగాను భారతీయ ఋషులు ప్రపంచానికి అందించారని ఆయన తెలిపారు. ప్రతిరోజు కొంతసేపు యోగ, ప్రాణాయామం అభ్యాసించడం ద్వారా ఆరోగ్యపరంగా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్గ సభ్యులతో సహా సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అశేష ప్రజానీకం పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన యోగాంధ్ర కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జిగా భాగస్వామి కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.వ్యాధులకు



దూరంగా ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి, శరీరాన్ని, మనస్సును అదుపులో ఉంచుకొని భావోద్వేగాలను నియంత్రించడానికి అద్వితీయ సాధనంగా యోగాను భారతీయ ఋషులు ప్రపంచానికి అందించారని ఆయన తెలిపారు. ప్రతిరోజు కొంతసేపు యోగ, ప్రాణాయామం అభ్యాసించడం ద్వారా ఆరోగ్యపరంగా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల విజన్ కు తార్కాణంగా నిలిచిందని అభివర్ణించారు.

# రావులపాలెంలో ఘనంగా యోగా దినోత్సవం.

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని రావులపాలెం గ్రామపంచాయతీ, సిఆర్సి యోగ మిత్ర మండలి సంయుక్తంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది.పోతంశెట్టి రామిరెడ్డి పార్కు వద్ద శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, ఉద్యోగులతో పాటు వందలాదిమంది పాల్గొన్నారు.ఉదయం ఆరు గంటల నుండి యోగాసనాలు వేసారు. అలాగే ఈ యోగా విశిష్టతను ఆర్ఎస్ఎస్ జిల్లా జాయింట్ సెక్రటరీ,యోగా వక్త డి.రామ్మోహనరావు వివరించారు. ప్రభుత్వం రూపొందించిన పత్రంతో పంచాయతీ కార్యదర్శి ఎల్. దుర్గా ప్రసాద్ యోగాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ఈ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు,మండల ప్రత్యేక అధికారి కాకి నాగేశ్వరరావులు వివరించారు. ఈ వేదికపై పలువురు చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,యోగా మిత్ర మండలి సభ్యులు గొలుగూరి మునిరెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, విక్టరీ వెంకటరెడ్డి, గుత్తుల పట్టాభి రామారావు, నల్లమిల్లి వీర రాఘవరెడ్డి,గునిశెట్టి నాగేంద్రరావు, మోటూరు సూర్య ప్రకాష్ రావు, నందం సత్యనారాయణ, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, యోగ ఇన్చార్జ్ డాక్టర్ ఎస్కె హసీనా,పలు శాఖల ఉద్యోగులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీరు మీరు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర



కార్యక్రమం నిర్వహించారు.ఆ పార్కులోనే ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమం అనంతరం సిఆర్సి యోగా మిత్ర మండలి వారు ఏర్పాటు చేసిన అమృత ఆహారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# దివ్యంగులకు యోగాసనాలు మరింత ఉపయోగం

**-లయన్ డాక్టర్ కిషోర్**

**మదర్ తెరిసా ఆశ్రమంలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.**

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం,ఊబలంక గ్రామం ,మదర్ తెరిసా ఆశ్రమంలో 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఫౌండర్ లయన్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఇటువంటి విద్యార్థులకు యోగ చాలా ఉపయోగకరమని తెలియజేశారు.యోగ అంటే పరుగులు తీయకుండా, బరువులెత్తకుండా చేసే వ్యాయామే యోగా అని అంటారన్నారు. ఈ యోగ ద్వారా ప్రతి ఒక్కరికీ మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా జీవించడానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సూచించారు .భారతదేశంలో యోగా వేల సంవత్సరాల నుండి అంతర్భాగం అని మానవుని యొక్క అనంతమైన మేధా శక్తి ఆత్మశక్తిల కలయికనే యోగా అన్నారు.ఈ రోజు నుండి యోగాను మన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు.ఆరోగ్యానికి ఆద్యంతం యోగా



అని శరీరానికి శక్తి, మనసుకు నిశ్శబ్దం, ఆత్మకు ఆనందం యోగా ద్వారానే సాధ్యం అవుతుంది అన్నారు.ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ యోగా సాధనను జీవనశైలిగా మార్చుకోవాలని అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షల తెలియజేసారు .అనంతరం యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించి దాని ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియచేశారు.సంస్థ కన్వీనర్ , నడింపల్లి సుబ్బరాజు వర్మ మరియు ఆర్గనైజర్ నల్లమిల్లి వీరరాఘవ రెడ్డి , దండు శ్రీను రాజు, అభినందనలు తెలియచేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమం భాగంగా మొక్కలు నాటారు




**కొత్తపేట ఆత్రేయపురం జార్21. విశ్వం వాయిస్ న్యూస్.** మెర్లపాలెం గ్రామ సచివాలయం నందు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామ చంద్రమూర్తి, ఎం.పి.టీ.సి మెర్ల వీరబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు మల్లవరపు నాగరాజు, యూనిట్ ఇంచార్జి మెర్ల లక్ష్మీపతి, జి. రామకృష్ణ, కొమ్మర రాఘవ, పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొని అనంతరం మొక్కలు నాటారు.

## మెర్లపాలెంలో ఎం.పి.పి. స్కూల్ యోగాంధ్ర 2025 కార్యక్రమంలో పాల్గొన్న రాఘవ



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 21. విశ్వం వాయిస్ న్యూస్.** ప్రజలందరికీ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు యోగా మన సంస్కృతి, మన సంపద, ఆరోగ్యాన్ని మెరుగుపరిచి మానసిక ఉల్లాసాన్ని కలిగించే యోగాను నిత్యం ఆచరిద్దాం అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా మెర్లపాలెం గ్రామంలో ఎం.పి.పి. స్కూల్ నెం. 3 నందు నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ, స్కూల్ మాస్టర్ చిప్పాడ సత్యనారాయణ, స్కూల్ టీచర్ రేలంగి అనిత, స్కూల్ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ కావడం భారతీయుల అదృష్టం, బిజెపి,ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ



**కొత్తపేట జూన్ 21. విశ్వం వాయిస్ న్యూస్ :** యోగా ఆంధ్రా లో భాగంగా కొత్తపేట కమ్మిరెడ్డి పాలెం యందు గౌతమి స్కూల్లో. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ నిర్వహించారు.. ఆర్ఎస్ఎస్ ప్రముఖ టి ఎస్ ఆర్ ఆంజనేయులు బసవరాజు కార్యకర్తలతో యోగాసనాలు చేయించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బసవరాజు మాట్లాడుతూ మానవ జీవితంలో యోగ ఎంతో అవసరమని యోగా వల్ల ఉపయోగాలు తెలియపరిచారు టీ ఎస్ ఆర్ ఆంజనేయులు(ఆర్ యస్ యస్ గణ ప్రముఖ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యానందం మాట్లాడారు,ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్ష సంపతికనకేశ్వరరావు, పాలూరి జయప్రకాష్, కోటిపల్లిదామోదర, సర్పవరపు సత్య నారాయణ, సూరంపూడి సాయి ప్రకాష్, గొల్ల కోటి వెంకటేశ్వరరావు, పాలాటి మాధవస్వామి,ప్రసాద్ రాజు అన్యం సత్యనారాయణ, ఇళ్ల పల్లం శెట్టి, కుడిపూడిదావీదు రాజు, కిరణ్, మరియు మండల కమిటీ సెక్రటరీలు కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు ఆర్ . పాల్గొని సాధన చేశారు

## మందపల్లి శ్రీ మందేశ్వర(శనీశ్వర) స్వామి వారి దేవస్థానం ఆదాయం



**కొత్తపేట జూన్ 21. విశ్వం వాయిస్ న్యూస్.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ.1,90,975/-లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.51,625/- లు మొత్తం వెరసి రూ.2,42,600/- ఆదాయం వచ్చింది అని నల్లం సూర్య చక్రధర రావు,ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ
జిల్లా ఎడిషన్

ఆదివారం 22 జూన్ 2025
www.viswamvoice.com





## కామ్రేడ్ తారకనాథ్ 21వ వర్ధంతి వేడుకలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ వారి ఆధ్వర్యంలో

వృద్ధులకు, దుప్పట్లు పళ్ళు పంపిణీ




**అమలాపురం , జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం ఎస్. కె. ఓల్డ్ ఏజ్ హెూమ్ వృద్ధాశ్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ చారిటీ ప్రోగ్రాం లో కామ్రేడ్ రీజనల్ సెక్రటరీ వై గణేష్ అధ్యక్షతనలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమలాపురం రీజినల్ మేనేజర్ అశోక్ నాగరాజన్ చీఫ్ గెస్ట్ గా హాజరై ఓల్డ్ ఏజ్ ఓం లో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు కావాల్సిన వాటర్ టిన్నులు, బీరువా వృద్ధులకు అవసరమైన కొంత సామాగ్రిని ఓల్డ్ ఏజ్ హెూం చైర్మన్ ఎస్. కె. సూర్యకళ కు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ కామ్రేడ్ డి ఎస్ ఎన్ రాజు లోకల్ సెక్రటరీలు మహిళా కామ్రేడ్స్ అధిక సంఖ్యలో పాల్గొని వృద్ధులపై మానవతా దాతృత్వం సాటుకున్నారు. చైర్మన్ సూర్యకుళ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియన్ యూనియన్ స్టాఫ్ కు మహిళా సెక్రటరీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పొడగట్లపల్లి లో ఘనంగా యోగా దినోత్సవం



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామపంచాయతీ మరియు కూటమి ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది.జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్ వద్ద శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, ఉద్యోగులతో పాటు వందలాదిమంది పాల్గొన్నారు.ఉదయం ఆరు గంటల నుండి యోగాసనాలు వేసారు. అలాగే ఈ యోగా విశిష్టతను విద్యా కమిటీ చైర్మన్ సహదేవుడు వక్త గోపిశెట్టి రామచంద్రుడు బండారు శ్రీను వివరించారు. ప్రభుత్వం రూపొందించిన పత్రంతో పంచాయతీ కార్యదర్శి సుభాకర్ యోగాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ఈ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను డిప్యూటీ ఏంఆర్ ఒ ,ఆర్ ఐ, వివరించారు. ఈ వేదికపై పలువురు చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యోగా మిత్ర మండలి సభ్యులు పలు శాఖల ఉద్యోగులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీరు మీరు స్వర్ణాంధ్ర- స్వచ్చాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

## నందంపూడి గ్రామంలో జనసేన నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన పార్టీ నేతలు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలంలోని నందంపూడి గ్రామ జనసేన పార్టీ కార్యదర్శి పితాని రమేష్ తండ్రి, శ్రీ పితాని సూర్యనారాయణ ఇటీవలి కాలంలో పరమపదించగా , జనసేన పార్టీ నాయకులు వారి నివాసానికి జనసేన నాయకులు వెళ్లి శనివారం సంతాపం తెలిపారు. పితాని సూర్యనారాయణ మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సూర్యనారాయణకు ఇద్దరు కుమారులు కామేష్ , రమేష్ ఉన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందిస్తూ, ఆపద్భాంధవంగా నిలిచారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు, నీటిపారుదల శాఖ డైరెక్టర్ సిరిగినీడి వెంకటేశ్వరరావు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ , గ్రామ శాఖ అధ్యక్షుడు బెండ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మైపాల్ తాతాజీ, కొప్పినీడి సాయి సూర్య, మట్టపర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు పితాని వీర రాఘవులు, పితాని సాంబశివరావు, బోనం సత్యనారాయణ, నందంపూడి రాజేష్, హనుమంతు, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు .

## కాకినాడలో గంజాయి ముఠా అరెస్ట్

## 110 కిలోల గంజాయి స్వాధీనం

**కాకినాడ, గండేపల్లి మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా గండేపల్లిలో పోలీసులకు కీలక విజయం %-% నలుగురు అరెస్ట్, మైనర్ కూడా గంజాయి రవాణాలో భాగస్వామి గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ల కాకినాడ జిల్లాలోని గండేపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో భారీగా గంజాయి అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకున్నారు. ముందస్తు సమాచారం ఆధారంగా సోమవారం తెల్లవారుజామున సోదాలు నిర్వహించిన పోలీసులు, ఓ కారులో తరలిస్తున్న 110.64 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు ఒక మైనర్నుఅరెస్ట్ చేశారు.

# ముత్యాలమ్మ జాతర తీర్థం మహెూత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం పట్టణ గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ వారి జాతర తీర్థ మహెూత్సవాలను మంగళవారం బుధవారం రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు తొగరుమూర్తి తెలిపారు. ఈరోజు శ్రీ వారి ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో మూర్తి మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరుగాంచిన శ్రీ ముత్యాలమ్మ వారి జాతర తీర్థం ఘనంగా నిర్వహించాలని తీర్మానించారని అన్నారు. రామచంద్రపురం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ శ్రీ ముత్యాలమ్మవారిని దర్శించి తల్లి అనుగ్రహం పొందవలసిందిగా కోరారు. అమ్మవారి తీర్థం సందర్భంగా పాఠశాలల విద్యా సంవత్సరం



ప్రారంభం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అందరికీ సరస్వతి దేవి పూజలు నిర్వహించి ఉచితంగా పుస్తకములు పెన్నులు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశం ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాల్సిందిగా తొగరుమూర్తి విజ్ఞప్తి చేశారు.ఆలయ కమిటీ అధ్యక్షులు మద్రి గణపతి కార్యదర్శి రెడ్డి కృష్ణ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన శ్రీ ముత్యాలమ్మ వారి ఆలయం వద్ద తొగరు మూర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి ప్రసాదం స్వీకరించాలని కోరారు.ఈ సమావేశంలో? మద్దెల అశోక్,కొమరగిరి వెంకట రమణ,గొర్రెల నరసింహా,మద్రి నరసింహా విజయ్,ఉజురు చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆదాయ వివరాలు

**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 21.విశ్వం వాయిస్ న్యూస్.** కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శనివారం స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 20950 విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 5838 వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 1940 సుప్రభాతం దర్శనం టికెట్లు 100 తులాభారం టిక్కెట్లు 10 కళ్యాణ కట్ట టిక్కెట్లు 865 లడ్డు ప్రసాదం విక్రయిం 44889 పులిహెూర ప్రసాదం విక్రయిం 22349 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,56,486/- లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,95,827/- లు ఇతర విరాళం ద్వారా 5,024/- లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 3,950/- స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 10,47,500/- లు విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 11,67,600/- లు వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 21,65,040/- లు తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 500/- కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 34,600/- సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 40,000/-లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 6,73,335/- పులిహెూర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 2,23,490/-ఆన్లైన్ ద్వారా ఆదాయం 2,03,828/- మొత్తం రుసుము రూ, 60,17,180/- వచ్చినవని డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి నల్లం చక్రధర్ రావు తెలియజేశారు.



# జగన్ అండ్ టీంకు యోగా అత్యవసరం

యోగాతో జగన్ మానసిక స్థితి కుదుటపడుతుంది

అసాంఘిక శక్తులకు ఓదార్పు యాత్రలా

యోగాంధ్రతో ప్రపంచం ఆంధ్ర వైపు చూస్తుంది

రాష్ట్రంలో జగన్ సినిమా ముగిసింది -శుభం కార్డు పడింది

మంత్రి సుభాష్ ఆసక్తికర వ్యాఖ్యలు

రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-రాజకీయం మూసుకులో రౌడీయిజం చేస్తే సహించేది లేదని, జగన్ లండన్ మందులు వికటించిన నేపథ్యంలో జగన్ అండ్ టీంకు యోగా అవసరమని,యోగాతో కచ్చితంగా మానసిక స్థితి కుదుటపడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.శనివారం సాయంత్రం రామచంద్రపురంలో క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.జగన్ రప్పా రప్పా నరకటం అనే పదాన్ని సినిమాల్లో డైలాగులుగా చెబుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజం,హింసను ప్రేరేపించేలా పరామర్శ యాత్రలు చేపట్టి కొట్టండి, చంపండి,వార్ డిక్లేర్ అంటూ చేసే హింసా నినాదాల్ని ఇస్తున్నారని దీన్ని సమాజం క్షమించదన్నారు. సినిమాల్లో మనుషుల్ని చంపే డైలాగులు సమర్థిస్తూ తన వ్యాఖ్యల్లో తప్పేముందని సమర్థించుకోవడం హాస్యాస్పదమన్నారు. జగన్ కు ఇదేం మానసికస్థితి,ఇదేం రోగమంటూ ఎద్దేవా చేశారు.జగన్ కు లండన్ మందులు పనిచేయలేదు.. కనీసం యోగాతోనైనా ఆరోగ్యం సక్కబడుతుందని,యోగా ప్రాక్టీస్ చేయండని సూచించారు. రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మంది ప్రజలు యోగా పట్ల అవగాహన పెంపొందించుకున్నారని, జగన్ అండ్ టీం కూడా యోగ చేస్తే మానసిక స్థితి కుదుటపడుతుందని చలోక్తులు విసిరారు.3 లక్షల మందికి పైగా చేసిన యోగాంధ్ర నిర్వహణపై ప్రపంచమంతా ఆంధ్ర వైపు చూస్తోందని,పీఎం మోడీ, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో యోగాంధ్ర ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కిందన్నారు.జగన్




హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతూ కొట్టండి, చంపండి అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారని మండిపడ్డారు.దేశంలోని ఏ రాజకీయనాయకుడికి, రాజకీయ పార్టీకి ఈ తరహా పోకడలు లేవని ఆశ్చర్య వ్యక్తం చేశారు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరమని, గంజాయి,బెట్టింగ్ బ్యాచ్ లు,రౌడీలకు విగ్రహాలు పెడుతూ సమాజానికి ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలన్నారు. తాను ఇంకా సీఎం అనే భ్రమలోనే జగన్ ఉన్నారని,ఊహల్లో నుంచి బయటపడాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి హింసా రాజకీయాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగన్ ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు.వైసీపీకు ప్రజలు ఎప్పుడో సినిమా చూపించి,శుభం కార్డు వేశారని మంత్రి సుభాష్ అన్నారు.

## మనవ జీవితంలో యోగ తోనే మానసిక ఒత్తిడిని జయయించగలం

ద్వారపూడి సుధాకర్ రెడ్డి



**గొల్లల మామిడాడ విశ్వం వాయిస్ న్యూస్ :-** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో భాగంగా గొల్లల మామిడాడ శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు యోగా మాస్టర్ డి.ఎస్.ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిరహించారు.ఈ యోగా కార్యక్రమం ప్రజలలో అవగాహన కల్పించే విధంగా విద్యార్థుల మరియు టీచర్స్ తో కలిసి యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి అనే నినాదాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ లో యోగా వలన కలిగే ప్రయోజనాలతో కూడిన కరపత్రికలు పంచి తగు చూచనలు చెప్పారు. అలానే పెదపూడి మండలస్థాయి పరధిలో ఆదిత్య విద్యార్థులు ఓంకార్ మరియు శ్రీకర్ లు మొదటి స్థానం సాధించడంతో వారికి సర్టిఫికెట్స్ అందించడం జరిగిందని స్కూల్ కోరస్పాండ్ తెలిపారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ ద్వారంపూడి సుధాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ యోగ మానవ జీవితంలో ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్న దని,మానసిక ఒత్తిడిని ఒక యోగతోనే సాధించగలమని అన్నారు.అందుకే ప్రతి ఒక్కరు యోగ చెయ్యడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయలు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాంధ్ర గిన్నిస్ రికార్డులపై ఎమ్మెల్యే వేగుళ్ళ హర్షం



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు అందరి సహకారంతో యోగాంధ్ర విజయవంతమైందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యోగాంధ్రలో పాల్గొనటం మరుపురానీ అనుభూతి అన్నారు. యోగా విశిష్టతను ప్రపంచదేశాలకు చాటిచెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. విశాఖ వేదిక గా యోగాంధ్ర గిన్నిస్ రికార్డు సాధించటం, 22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి మరో గిన్నిస్ రికార్డు సాధించటం గర్వకారణం అన్నారు. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు యోగాంధ్రలో భాగస్వాములైన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మూడు లక్షల మందికి పైగా ఒకేసారి యోగాలో పాల్గొనడం ఒక చరిత్ర అన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనేది చంద్రబాబు ఆశయం అని, దీనికోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ ల కృషి అనిర్వచనీయమని ఎమ్మెల్యే వేగుళ్ళ అన్నారు.

# రాయవరంలో సకల ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

భారీ ఏర్పాట్లతో మండలంలో 11వ వరల్డ్ యోగా డే నిర్వహణ

ఆకట్టుకున్న విద్యార్థుల యోగా పిరమిడ్, సాంస్కృతిక కార్యక్రమాలు

స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛదివస్ ర్యాలీ నిర్వహణ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన రాయవరంలో శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను,విద్యాశాఖ, రెవిన్యూ, మండల అభివృద్ధి శాఖ, పంచాయితీ, జూనియర్ కాలేజ్, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తొలుత దేశభక్తి గీతాలతో ఆరంభమై, పాఠశాల స్కౌట్స్%ఁ%గైడ్స్ విద్యార్థిని ల ద్వారా ప్రదర్శించబడిన యోగ పిరమిడ్స్, సాంస్కృతిక స్వాగత నృత్యాలతో తో ప్రారంభించగా,అనంతరం యోగా గురువులు కర్రి సుజాత, వెలగల ఫణి కృష్ణారెడ్డి, సత్తి సుబ్బారెడ్డి లు వామప్ ఎక్సర్సైజ్ లతో ప్రారంభించి సూర్య నమస్కారాలు, ప్రాణాయామము ల ప్రాముఖ్యతను వివరించారు, యోగాసనాల ద్వారా ఈ యాంత్రిక జీవనంలో రుగ్మతలు దరిచేరకుండా ఏ విధంగా కాపాడుకోవాలో వివరించారు. అదనపు ఆకర్షణగా పాఠశాల విద్యార్థిని నల్లమిల్లి స్నిగ్ధశ్రీఅనేహా రెడ్డి నేర్చుకున్న కర్ర సాము విద్యను ప్రదర్శించారు, అనంతరం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న “స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్” కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి దాసరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలతో ఫ్లకార్ట్ లు పట్టుకుని ర్యాలీ నిర్వహించి,అనంతరం అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చంద్రమల్ల రామకృష్ణ, మండల రెవెన్యూ అధికారి ఐపి శెట్టి, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం.కీర్తి స్పందన, పశు సంవర్ధన శాఖ ఏడిఈ ఏ.అనిత, మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ దాసరి సత్యనారాయణ, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విప్పర్తి శాంతి సునీత, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


















# పసలపూడిలో పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల కిట్లు పంపిణీ

**ప్రతి సంవత్సరం మానవత్వంతో పేద విద్యార్థులకు సహాయం చేస్తున్న డి.ఆర్.సి రెడ్డి సేవలు అభినందనీయం**

**ప్రభుత్వ , మానవతా మూర్తుల సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.. ఉచిత పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఏఎమ్ఓ రాంబాబు**

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్, రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం మండలంలోని పసలపూడి గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక మెయిన్ పాఠశాల నందు రెడ్డి సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి ద్వారంపూడి రామచంద్రారెడ్డి(డి.ఆర్సి రెడ్డి) సహాయసహకారంతో, పసలపూడి క్లస్టర్ లో ఉన్న పసలపూడి మెయిన్ పాఠశాల,న్యూ కాలనీ పాఠశాల, నెంబర్ వన్ పాఠశాల,సర్వారాయ తోట పాఠశాల, నరాలువారి పాలెం పాఠశాల లో చదువుచున్న సుమారు 150 మంది విద్యార్థిని,విద్యార్థులకు నోటు పుస్తకములు, పెన్నులు,పెన్సిల్ వంటి వస్తువులతో కూడిన కిట్లను శనివారం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి సర్వశిక్షా అభియాన్ ఏఎంఓ పిల్లి రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎమ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ



పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కృషికి తోడుగా, మానవత్వం కలిగిన దాతలు కూడా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తే విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు.మన సంపాదనలో కొంత పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయం చేస్తే ఆనందం, సంతోషం వస్తుంది. దాతలు, ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకొని ఉన్నతంగా చదివి,ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను సూచించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మానవత దృక్పథంతో నోటు పుస్తకాలు, ఇతర వస్తువులు అందిస్తూ, పాఠశాలలో ఉపకరణములకు సైతం అవసరమైన మేరకు సహాయపడుతూ, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ద్వారంపూడి రామచంద్రారెడ్డి(డి.ఆర్సి.రెడ్డి)ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పసలపూడి గ్రామంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటరమణ, ఎస్.సోమిరెడ్డి,కె.వి.వి.సుబ్బారెడ్డి,డి.సతీష్,మెహర్ ప్రసాద్, రాయవరం మండల సి.ఆర్.ఎం.టి కె.పోసిరాములు,విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మండలంలో ఉత్తమ సేవలకు దక్కిన గౌరవం

**డా!! బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రం అందుకున్న తహసిల్దార్**

**వీఆర్వో, వీఆర్ఏ లకు ప్రశంసా పత్రాలు అందజేత**





**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్, రిపోర్టర్ :** 251 వ రెవిన్యూ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాయవరం మండల తహశీల్దార్ ఐపీ శెట్టి మండలంలో అందించిన ఉత్తమమైన సేవలకు గానూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు, అనంతరం రాయవరం మండలంలోని విఆర్వోలు, వీఆర్ఏ లు తహశీల్దార్ ను వారి కార్యాలయంలోనే చిరు సన్మానం తో సత్కరించారు, ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మార్వో మాట్లాడుతూ తాను పొందుకున్న సత్కారం తనతో పని చేస్తున్న సహాయక సిబ్బందికి సైతం వర్తిస్తుందని, వారి సహకార సమన్వయం తో మరింత ముందుకు కొనసాగుతామని తెలిపారు, అనంతరం విఆర్వోలు, వీఆర్ఏ లకు ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు, ఈ కార్యక్రమంలో రాయవరం మండల వీఆర్వోల అధ్యక్షులు ఐ రాజు, మండల వీఆర్ఏ ల అధ్యక్షులు చంద్రమల్ల వీరబాబు, తదితర వీఆర్వోలు,విఆర్ఏ లు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# రాయవరంలో సకల ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**భారీ ఏర్పాట్లతో మండలంలో 11వ వరల్డ్ యోగా డే నిర్వహణ**

**ఆకట్టుకున్న విద్యార్థుల యోగా పిరమిడ్, సాంస్కృతిక కార్యక్రమాలు**

**స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛదివస్ ర్యాలీ నిర్వహణ**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్ర మైన రాయవరంలో శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను, విద్యాశాఖ, రెవిన్యూ, మండల అభివృద్ధి శాఖ, పంచాయితీ, జూనియర్ కాలేజ్, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తొలుత దేశభక్తి



గీతాలతో ఆరంభమై, పాఠశాల స్కౌట్స్-గైడ్స్ విద్యార్థిని ల ద్వారా ప్రదర్శించబడిన యోగ పిరమిడ్స్, సాంస్కృతిక స్వాగత నృత్యాలతో తో ప్రారంభించగా,అనంతరం యోగా గురువులు కర్రి సుజాత, వెలగల ఫణి కృష్ణారెడ్డి, సత్తి సుబ్బారెడ్డి లు వామప్ ఎక్సర్సైజ్ లతో ప్రారంభించి సూర్య నమస్కారాలు, ప్రాణాయామము ల ప్రాముఖ్యతను వివరించారు, యోగాసనాల ద్వారా ఈ యాంత్రిక జీవనంలో రుగ్మతలు దరిచేరకుండా ఏ విధంగా కాపాడుకోవాలో వివరించారు. అదనపు ఆకర్షణగా పాఠశాల విద్యార్థిని నల్లమిల్లి స్నిగ్ధశ్రీఅనేహా రెడ్డి




నేర్చుకున్న కర్ర సాము విద్యను ప్రదర్శించారు, అనంతరం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్" కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి దాసరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలతో ప్లకార్ట్ లు పట్టుకుని ర్యాలీ నిర్వహించి,అనంతరం అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చంద్రమల్ల రామకృష్ణ, మండల రెవెన్యూ అధికారి ఐపి శెట్టి,



మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం.కీర్తి స్పందన, పశు సంవర్ధన శాఖ ఏడిఈ ఏ.అనిత, మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ దాసరి సత్యనారాయణ, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విప్పర్తి శాంతి సునీత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com